సూర్య www.suryaa.com



# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 18 డిసెంబర్ 2023 పేజీలు 8



ఆధునిక ఆంధ్రప్రదేశ్ చరిత్ర



# త్రివిధ దళాలలో ఉద్యోగఅవకాశాలు

NDA/NA





CDSE

DSC, TET ENGLISH ★ SSC, RRB REASONING



ఎకానమి




కరెంట్ అఫైర్స్



జాగ్రఫీ

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

**పేదరికం, నిరుద్యోగితల నివారణ చర్యలు - ప్రభుత్వ కార్యక్రమాలు**

- మనదేశంలోని పేదరికాన్ని నిరుద్యోగాన్ని వేరువేరుగా చూడటానికి వీలు కాదు. కావున నిరుద్యోగాన్ని నిర్మూలించే చర్యలన్నీ కూడా పేదరికాన్ని నిర్మూలించడానికి అవకాశం ఉంటుంది.
- భారతదేశ ప్రణాళిక రూపకర్తలు 1950, 60 దశాబ్దాల కాలంలో 'విస్తరణ ప్రభావ సిద్ధాంతాన్ని నమ్మి, పేదరికం స్వయం చాలకంగా దానంతట అదే నిర్మూలించబడుతుందని నమ్మారు. కాని ఈ సిద్ధాంతం పేదరిక నిర్మూలనలో సఫలీకృతం కాలేదు.
- 1970వ దశకంలో మొదటిసారిగా గ్రామీణ ఉపాధి పథకాలు, గ్రామీణాభివృద్ధి ద్వారా పేదరిక నిర్మూలనకు గాను ప్రత్యక్ష వ్యూహాలను అమలు పరిచారు.
- 5వ పంచవర్ష ప్రణాళిక నుండి పేదరిక నిర్మూలనకు ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.
- గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం పలు ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టినది. వీటిలో కొన్ని ముఖ్యమైనవి కింది విధముగా ఉన్నాయి.
- చిన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ (స్మాల్ ఫార్మర్స్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ) :
- ఈ పథకం 1971-72 లో స్థాపించబడినది.
- ఆర్‌బిఐ, 1969లో ఆల్ ఇండియా రూరల్ క్రెడిట్ రివ్యూ కమిటీని నియమించింది. ఈ కమిటీ ఛైర్మన్ బి. వెంకటప్పయ్య.
- వెంకటప్పయ్య కమిటీ సిఫార్సు మేరకు చిన్న రైతుల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసారు.
- చిన్నరైతుల సమస్యలను పరిశీలించడం మరియు గుర్తించడం, వారికి సహకార బ్యాంకుల నుండి రుణాలు అందేలా చూడడం దీని విధి.
- ఈ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూర్చుతాయి.
- ఈ పథకం క్రింద రైతులకు 25% నుండి 50% వరకు సబ్సిడీ అందించబడుతుంది.
- తరువాత ఈ పథకాన్ని ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఐఆర్‌డిపి)తో విలీనం చేయబడింది.

**ఉపాంత రైతులు మరియు వ్యవసాయ కార్మికుల అభివృద్ధి సంస్థ (ఎమ్ఎఫ్ఎఎల్) :**

- సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలకు సహాయం చేయడానికి దీనిని 1971-72లో ప్రారంభించారు.
- ఉపాంత రైతు అంటే ఒక హెక్టార్ (2.5 ఎకరాలు) వరకు వ్యవసాయ భూమిని సాగు చేసే రైతు.

**దుర్భిక్ష పీడిత ప్రాంతాల పథకం లేదా కరువు పీడిత ప్రాంతాల కార్యక్రమం (డిపిఎపి) :**

- ఈ కార్యక్రమాన్ని 1973-74లో ప్రారంభించారు.
- భూమి, నీరు మరియు మానవ వనరుల ఉత్పాదకతపై కరువు యొక్క ప్రతికూల ప్రభావాన్ని తొలగించడం ఈ పథకం ఉద్దేశ్యం.
- ఈ కార్యక్రమం వాటర్ షెడ్ అభివృద్ధి కార్యకలాపాలపై దృష్టి సారిస్తుంది.
- ఈ పథకం కింద వ్యవసాయం, అటవీపెంపకం, పచ్చిక బయళ్ళ అభివృద్ధి, తోటల పెంపకం లాంటి కార్యక్రమాలు చేపడతారు.
- ఈ కార్యక్రమానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో నిధులను సమకూర్చుతాయి.

**కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (సిడిపి) :**

- అక్టోబరు 2, 1952లో ప్రారంభించబడినది.
- ప్రజల భాగస్వామ్యంతో సంపూర్ణ గ్రామీణాభివృద్ధిని సాధించడం.
- విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, పశుపోషణ, నీటిపారుదలను మెరుగుపరచడం.

**ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ (ఇజియస్) :**

- ఇజిఎస్ అనగా ఉపాధి హామీ పథకం. దీనిని మొదటిసారిగా 1972-73లో మహారాష్ట్రలో ప్రవేశపెట్టారు.
- రాజ్యాంగంలో పొందుపరచబడిన 'పని చేసే హక్కు'కు గుర్తింపును తెచ్చిన పథకం.
- గ్రామీణ బలహీన వర్గాల వారికి సహాయం చేయడం ఈ పథకం ఉద్దేశ్యం.

**ఎడారి అభివృద్ధి పథకం (డిజర్ట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం - డిడిపి) :**

- దీనిని జాతీయ వ్యవసాయ కమిషన్ సిఫార్సుల మేరకు 1977-78లో ప్రారంభించారు.
- ఎడారి విస్తృతిని నియంత్రించడం దీని ముఖ్య లక్ష్యం.
- ఎడారి ప్రాంతాల్లో సహజ వనరులను మెరుగుపరచడం.
- ఈ పథకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో నిధులను సమకూర్చుతాయి.
- 2009లో సమీకృత వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌ను రూపొందించడానికి డిడిపిని డిపిఎపి మరియు ఐడబ్ల్యుడిపి (ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్)తో విలీనం చేసారు.
- 2015-16లో ఐడబ్ల్యుఎమ్‌పి (ఇంటిగ్రేటెడ్ వాటర్ షెడ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (డబ్ల్యుడిసి-పిఎమ్‌కెఎస్‌వై) యొక్క వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కాంపోనెంట్‌లో విలీనం చేసారు.
- డిడిపిని దేశంలోని ఏడు రాష్ట్రాల్లోని 40 జిల్లాలలో అమలు చేసారు.
- ఈ ఏడు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, జమ్ము&కాశ్మీర్, కర్ణాటక మరియు రాజస్థాన్ మొదలైనవి.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి అనంతపురం జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చారు.

**కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (సిఎడిపి) :**

- దీనిని 1974-75లో స్థాపించారు.
- దీని ప్రాథమిక లక్ష్యం నీటి పారుదల ఉపయోగం.
- నీటి పారుదల సామర్థ్యాన్ని, వినియోగాన్ని మెరుగుపరచడం.
- వ్యవసాయ ఉత్పత్తి మరియు ఉత్పాదకతను ఆప్టిమైజ్‌చేయడం.
- ఏప్రిల్ 1, 2004 నుండి 'కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ & వాటర్ మేనేజ్‌మెంట్' ప్రోగ్రామ్‌గా పిలుస్తున్నారు.
- ఈ కార్యక్రమం ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన (పిఎమ్‌కెయస్‌వై) కింద అమలు చేయబడి 'హర్ ఖేత్‌కో పానీ' గా (2015నుండి) పిలవబడుతోంది.
- ట్వంటీ పాయింట్ ప్రోగ్రాం (20 సూత్రాల పథకం ) ఈ పథకాన్ని 1975లో ప్రకటించారు.
- పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, విద్య మరియు ఆరోగ్యం మొదలైన వాటికి సంబంధించిన కార్యక్రమాల ప్యాకేజి
- ఈ కార్యక్రమం 1982, 1986 మరియు 2006లో పునర్నిర్మించబడింది.
- గృహనిర్మాణం, వ్యవసాయం, భూ సంస్కరణలు, నీటిపారుదల, తాగునీరు వినియోగదారుల రక్షణ మొదలైన సమస్యలను కవర్ చేస్తుంది.



**కనీస అవసరాల కార్యక్రమం (మినిమమ్ నీడ్స్ ప్రోగ్రామ్ - ఎమ్ఎన్‌పి) :**

- ఈ పథకం 1974లో ప్రవేశపెట్టబడినది.
- కనీస అవసరాలను అందించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ఈ పథకం ముఖ్య లక్ష్యం.

**ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం (ఎఫ్ డబ్ల్యుపి) :**

- పనికోసం ఆహార కార్యక్రమం 1977-78లో ప్రారంభించబడింది.
- ఈ పథకం క్రింద శ్రామికులకు ఆహార ధాన్యాలను వేతనాలుగా ఇవ్వడం జరుగుతుంది.
- ఈ పథకం క్రింద కచ్చా రోడ్ల నిర్మాణం, శిథిలాల తొలగింపు తదితర పనులు చేపట్టబడతాయి.
- 2004లో నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌గా పునర్నిర్మించబడింది.
- ఆకలి మరియు నిరుద్యోగ నిర్మూలన, ఆస్తుల సృష్టి, గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం మిగులు ఆహార ధాన్యాల వినియోగాన్ని లక్ష్యంగా చేసుకుంది.
- ఈ కార్యక్రమం ఫిబ్రవరి 2006లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎన్ఆర్ఇజిఎ)తో ఉపసంహరించబడింది.

**ట్రయినింగ్ ఫర్ రూరల్ యూత్ ఫర్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ (టిఆర్‌వైయస్ఇఎమ్) :**

- ఈ పథకాన్ని 1979లో ప్రారంభించారు.
- దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గ్రామీణ యువతకు సాంకేతిక మరియు నిర్వహణ నైపుణ్యాలను అందించడం ఈ పథకం ఉద్దేశ్యం.
- 9వ పంచవర్ష ప్రణాళికలో స్వర్ణ జయంతి గ్రామ స్వరాజ్‌గార్ యోజన పథకంలో విలీనం చేయబడింది.

**నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ ప్రోగ్రాం (ఎన్ఆర్ఇపి)**

- ఈ పథకాన్ని 1980లో ప్రారంభించారు.
- గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను గణనీయంగా పెంచడం ముఖ్య లక్ష్యం.
- పేదరిక నిర్మూలనకు ఈ పథకం ఒక ప్రధాన అడుగుగా పరిగణించబడుతుంది.
- ఎన్ఆర్ఇపి, ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌ను భర్తీ చేసింది.
- గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిని కల్పించడం, ఆస్తుల సృష్టి, ఆదాయ స్థాయిలను పెంచి, పోషకాహారం మరియు ఆరోగ్య స్థితిని మెరుగుపరచడం మొదలైన లక్ష్యాలను కలిగి ఉంది.
- ఈ పథకం కింద వేతనంగా 50% ఆహార ధాన్యాల రూపంలో 50% నగదు రూపంలో అందించబడుతుంది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో నిధులను సమకూర్చుతాయి.
- వేతన ఉపాధి పథకాలు సమర్థవంతంగా అమలుచేసే దృష్ట్యా ఎన్ఆర్ఇపి, ఆర్ఎల్ఇజి పథకాలను ఏప్రిల్ 1, 1989లో ఒకే గ్రామీణ ఉపాధి పథకంగా విలీనం చేయబడ్డాయి. విలీనం చేయబడిన ఈ పథకమే జవహర్ రోజ్‌గార్ యోజన (జెఆర్‌వై)

**సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం (ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం - ఐఆర్‌డిపి) :**

- ఈ ప్రోగ్రామ్‌ను 1978లో ప్రారంభించారు.
- 1980లోఅమలుచేసి 1999 వరకు కొనసాగించారు.
- ఆ తర్వాత ఈ పథకాన్ని ఇతర 5 పథకాలతో పాటు, స్వర్ణ జయంతి గ్రామస్వరోజ్‌గార్ యోజనగా రీబ్రాండ్ చేయబడింది.
- కేంద్రం మరియు రాష్ట్రాలచే 50:50 ప్రాతిపదికన నిధులు సమకూర్చుతున్న కేంద్ర ప్రాయోజిత పథకం.

**లక్ష్యాలు :**

- గ్రామాల్లో స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం.
- పేదరికాన్ని నిర్మూలించి, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం.
- విద్య, ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగునీరు వంటి ప్రాథమిక సేవలకు ప్రాధాన్యత ఇవ్వడం.
- స్వావలంబన, స్థిరత్వాన్ని ప్రోత్సహించడం.
- గ్రామీణ వర్గాల సామాజిక, ఆర్థిక, పర్యావరణ సమస్యలను పరిష్కరించడం.

**భూమిలేని గ్రామీణ ఉపాధి హామీ పథకం (రూరల్ లాండ్‌లెస్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ప్రోగ్రాం - ఆర్ఎల్ఇజిపి) :**

- గ్రామీణ భూమిలేని ఉపాధి హామీ కార్యక్రమం (ఆర్ఎల్ఇజిపి)ను 1983 ఆగష్టు 15న 6వ పంచవర్ష ప్రణాళిక కాలంలో భారత ప్రధాని ఇందిరా గాంధీ సంవత్సరంలో కనీసం 100 రోజుల ఉపాధిని కల్పిస్తూ ప్రారంభించారు.
- ఈ పథకం కింద మొత్తం ఖర్చును కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది.
- ఈ పథకం లక్ష్యాలు, షరతులు జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం (ఎన్ఆర్ఇపి) మాదిరిగానే ఉన్నప్పటికీ, కేవలం భూమిలేని వారికి మాత్రమే పరిమితం చేయబడింది.
- గ్రామీణ ఆస్తుల సృష్టి ప్రధాన లక్ష్యం.
- ఆర్ఎల్ఇజిపి, ఎన్ఆర్ఇపిలను 1989లో జెఆర్‌వైలో విలీనం చేసారు.

**సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్ ఫర్ ద ఎద్యుకేటెడ్ అన్ ఎంప్లాయ్‌డ్ యూత్ :**

- దీనిని 1984లో స్థాపించారు.
- స్వయం ఉపాధికోసం, విత్తపరమైన, సాంకేతిక పరమైన సహాయాన్ని అందించడం ప్రధాన ఉద్దేశ్యం.

**నేషనల్ ఫండ్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (ఎన్ఎఫ్ఆర్‌డి)**

- స్థాపన : 1985
- లక్ష్యం : గ్రామీణాభివృద్ధికి విత్త సహాయం.

**సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ప్రోగ్రాం ఫర్ ద అర్బన్‌పూర్ (యస్ఇపియుపి) :**

- స్థాపన : 1986

లక్ష్యం : పట్టణ పేదలకు రాయితీని, బ్యాంకు పరపతిని కల్పించడం.

**జవహర్ రోజ్‌గార్ యోజన (జెఆర్‌వై) :**

- స్థాపన : ఏప్రిల్ 1, 1989
- ఎన్ఆర్ఇపి మరియు ఆర్ఎల్ఇజిపిలను విలీనం చేస్తూ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ చే ప్రారంభించబడింది.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# DSC/TET ENGLISH PRACTICE QUESTIONS

**1. Everyone, .................... visited Raju's hotel, liked the food.**
**Choose the suitable relative pronoun.**
1. Who 2. that
3. whom 4. whose

**2. Every one, who visited his hotel, liked the food.**
**This sentence has a/an :**
1. Noun Clause
2. Non-finite Clause
3. defining relative Clause
4. Non-defining relative clause.

**3. Everyone who visited his hotel liked the food.**
**This sentence has a/an :**
1. Noun Clause
2. defining relative clause
3. Non-defining relative clause
4. Non-finite Clause.

**4. Everyone who visited his hotel liked the food.**
**This sentence doesn't has a/an :**
1. relative clause
2. adjective clause.
3. subordinate clause 4. Noun clause.

**5. Everyone who visited his hotel liked the food.**
**This is a :**
1. Simple sentence
2. Complex Sentence
3. compound sentence
4. Complex - Compound Sentence

**6. Everyone who visited his hotel liked the food.**
**Choose the incorrect statement regarding above sentence.**
1. This sentence has two pronouns.
2. This sentence has two verbs in it.
3. This sentence has no adjectives in it.
4. This sentence has two nouns in it.


**7. Everyone liked the food because it was very tasty.**
**Replace the word "because"**
1. so 2. As
3. When 4. that

**8. Himesh supplied goods ............ bulk orders.**
1. for 2. at
3. on 4. to

**9. It was very tasty. (Was - ?)**
1. Main verb
2. helping verb 3. Modal Verb
4. Non-finite verb.

**10.He fell ill and was quite worried.**
1. ill-? 2. Quite - ?
**3. Worried - ?**
1. Adjective, Adjective, Verb.
2. Adjective, Adverb, Adjective
3. Adjective, Adverb, verb.
4. Noun, Adverb, Adjective.

**11.How can I cook for many people?**
**1. How - ? 2. Many - ?**
1. Interrogative Pronoun, Quantitative Adjective
2. Interrogative Adverb, Numerical Adjective.
3. Interrogative Pronoun, Indefinite Pronoun.
4. Interrogative Adverb, Quantitative Adjective.



**12.Ramya did not want to lose the opportunity.**
Make it positive Sentence.
1. Ramya wants to lose the opportunity.
2. Ramya wanted to lost the opportunity.
3. Ramya wanted to lose the opportunity.
4. Ramya wants to lost the opportunity.

**13.I am big enough to prepare rice for the party.**
**Enough - ?**
1. Noun 2. Pronoun
3. Adverb 4. Determiner.

**14.I can grind the things that you need for cooking in minutes. (That - ?)**
1. Demonstrate Pronoun
2. Demonstrate Adjective
3. Subordinate Conjunction
4. Relative Pronoun.

**15.Let's begin cooking.**
**This is a/an :**
1. Assertive Sentence
2. Imperative Sentence
3. Advise
4. Optitive Sentence.

**16.He woke up after a couple of hours. (After - ? )**
1. Noun 2. Adverb
3. Preposition 4. Conjunction.

**17.Mahitha ...................... the food and it ............. delicious.**
1. Tastes, was
2. tasted, was 3. tasted, is
4. tasted, had been

**18.He realised it was done by recipe book.**
**This is a :**
1. Simple Sentence
2. Compound Sentence
3. Complex Sentence
4. Complex-Compound Sentence.

**19.Many helped me in cooking. (Cooking - ?)**
1. Gerund
2. Present participle
3. Past Participle
4. Perfect Participle.

**20.Raju and Sarala have a small baby. .......................... is very cute.**
**Choose the suitable pronoun.**
1. He 2. She
3. It 4. They.

**21.The Mongoose did not saw the snake.**
**Make it passive.**
1. The snake did not was seen by the Mongoose.
2. The Mongoose was not seen by the snake.
3. The Snake was not seen by the Mongoose.
4. The Snake had not seen by the Mongoose.

**22.Which of the following is not an adjective forming suffix?**
1. - ing 2. -ly
3. -ness 4. -ful.

**23.The games ............. (play) before it rained.**
1. had been played 2. had played
3. will be played 4. played.

**24.Sheela saw the little baby sleeping in the cradle.**
**Sleeping - ?**
1. Gerund 2. Verbal Noun
3. Present Participle
4. Past Participle.

**25.She felt sorry for what she ......................**
1. did 2. had done
3. does 4. has done.

**26.I have a car. (Make it interrogative)**
1. Have I have a car?
2. Have I a car?
3. Do I have a car?
4. Did I have a car?

**27.I wanted to meet you at noon.**
**"Wanted" indicates :**
1. Past time
2. Present time
3. Completed action
4. an ongoing action.

**28.David, can you give me your pencil?**
**This is a/an :**
1. Assertive sentence
2. Imperative Sentence
3. We-Question
4. Yes/No Question.

**29.He liked that place very much. (That - ?)**
1. Demonstrative Pronoun
2. demonstrate Adjective
3. Relative Pronoun
4. Conjunction.

**30.He cut the wood himself. (Himself - ?)**
1. Reflexive Pronoun
2. Emphatic Pronoun
3. Personal Pronoun
4. Objective Pronoun.

## ANSWERS

1)1, 2)4, 3)2, 4)4, 5)2, 6)3, 7)2, 8)3, 9)1, 10)2, 11)2, 12)3, 13)3, 14)4, 15)2, 16)3, 17)2, 18)3, 19)1, 20)3, 21)3, 22)3, 23)1, 24)3, 25)2, 26)3, 27)2, 28)4, 29)2, 30)2




**Karthik Nitturu**
English Faculty
Anantapur

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సీ, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.




# త్రివిధ దళాలలో ఉద్యోగ అవకాశాలు




**త్రివిధ దళాలలో ఖాళీల భర్తీకి యుపిఎస్సీ ప్రతి సంవత్సరం రెండుసార్లు పరీక్ష నిర్వహిస్తుంది. నేషనల్ డిఫెన్స్ అకాడమీ & నేవెల్ అకాడమి (ఎన్‌డిఏ & ఎన్ఎ) పరీక్ష ద్వారా ఉచితంగా డిగ్రీ చదవటంతో పాటు కోర్సు పూర్తయిన తర్వాత ప్రభుత్వోద్యోగం లభిస్తుంది. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(CDSE) ద్వారా సాధారణ డిగ్రీతో త్రివిధ దళాలలో ఉన్నతోద్యోగాన్ని సొంతం చేసుకోవచ్చు. వీటి వివరాలు తెలుసుకుందాం....**

2025 సంవత్సరానికి ఎన్‌డిఏ & ఎన్ఏ నోటిఫికేషన్ వెలువడింది. ఈ వివరాలు తెలుసుకుందాం.

**మొత్తం 406 ఖాళీలు :**

యుపిఎస్సీ ఎన్‌డిఏ & ఎన్ఏ 2025 పరీక్ష ద్వారా మొత్తం 406 ఖాళీలు భర్తీ చేస్తుంది. వీటిలో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో 370 పోస్టులు ఉన్నాయి. వీటిలో ఆర్మీలో 208, నేవీలో 42, ఎయిర్‌ఫోర్స్‌లో 120 ఉన్నాయి. నావెల్ అకాడమీలో 36 ఖాళీలున్నాయి. వీటిలో ఆర్మీలో 10, నావీలో 6, ఎయిర్‌ఫోర్స్‌లో 6, నావెల్ అకాడమీలో 5 మహిళలకు కేటాయించారు.

**అర్హతలు :**

అభ్యర్థులు భారతీయ పౌరులై ఉండాలి. మహిళా అభ్యర్థులు కూడా అర్హులే. అభ్యర్థులు 2 జులై 2006 మరియు 1 జులై 2009 మధ్య జన్మించి ఉండాలి. పుట్టిన తేదీకి సంబంధించి పదో తరగతి మార్కుల మెమోపై ఉన్న దానినే పరిగణిస్తారు.

**విద్యార్హతలు :**

నేషనల్ డిఫెన్స్ అకాడమీ ఆర్మీ విభాగానికి 10+2 విధానంలో మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో ఇంటర్ ఉత్తీర్ణులవ్వాలి. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరయ్యే వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చు.

అభ్యర్థులు నిర్ణీత శారీరక సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. వీటికొరకు గైడ్‌లైన్స్‌లోని అనుబంధం 4 చూడండి.

**ఎంపిక విధానం :**

అభ్యర్థుల ఎంపిక రాత పరీక్ష, ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ఆధారంగా నిర్వహిస్తారు. రాత పరీక్షలో 2 పేపర్లు ఉంటాయి. ఇవి ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. పేపర్-1లో మాథ్స్-300 మార్కులకు, పేపర్-2 జనరల్ ఎబిలిటీ 600 మార్కులకు మొత్తం 900 మార్కులకు గాను పరీక్ష నిర్వహిస్తారు. ప్రతి పేపర్‌కు రెండున్నర గంటల సమయం ఉంటుంది. తప్పు సమాధానానికి నెగిటివ్ మార్కులు ఉంటాయి. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి ఇంటలిజెన్స్ & పర్సనాలిటీ టెస్టు నిర్వహిస్తారు. దీనికి 900 మార్కులు కేటాయించారు. దీనిలో అర్హత సాధించినవారికి ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్ ఉంటాయి. రాతపరీక్ష, ఇంటర్వ్యూలలో వచ్చిన మార్కుల ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది. ఎంపికైన వారు బి.ఎ., బి.ఎస్సీ., బి.టెక్. కోర్సులలో దేనినైనా ఎంపిక చేసుకొని చదవచ్చు. వీరు నేషనల్ డిఫెన్స్ అకాడమీ, పూనాలో చదువుకోవటం జరుగుతుంది. ఆర్మీకి ఎంపికైన కాడెట్లు డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలటరీ అకాడమీకి, నేషనల్ కాడెట్లు ఎజిమల లోని ఇండియన్ నావెల్ అకాడమీకి, ఎయిర్‌ఫోర్స్‌కు ఎంపికైన కాడెట్లు హైదరాబాదులోని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీకి తదుపరి శిక్షణ కోసం పంపుతారు. కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులను ఉద్యోగంలోకి తీసుకుంటారు. ఆర్మీ నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లలో లెఫ్టినెంట్, సబ్ లెఫ్టినెంట్ ఫ్లయింగ్ ఆఫీసర్ వంటి ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు.



## ఉచిత విద్య + ఉద్యోగం = ఎన్‌డిఏ

**దరఖాస్తు విధానం :**

అభ్యర్థులు యుపిఎస్సీ వెబ్‌సైట్ upsconline.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి. అభ్యర్థులు తమ విద్యార్హతలు తదితర వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. తరువాత దరఖాస్తు పూరించాలి. అభ్యర్థులు ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే చాలు. తరువాత ఎన్నిసార్లు పరీక్ష రాసినా నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు దాఖలుకు చివరితేదీ 31-12-2024.

**సూచనలు :**

అభ్యర్థులు తమ పాస్‌పోర్ట్ ఫోటో పరీక్షకు పదిరోజుల ముందు మాత్రమే ఉండాలి. ఫోటో తీసిన తేదీని సైతం పొందుపరచాలి. దరఖాస్తులలో సవరణకు అవకాశం ఉంది. ది.1-1-2025 నుండి ది. 7-1-2025 వరకు దరఖాస్తులో ఏమైనా సవరణలు ఉంటే చేసుకోవచ్చు.

**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:**

- హైదరాబాద్, వరంగల్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం.

**దరఖాస్తు ఫీజు :**

అభ్యర్థులు రూ.100/-లు దరఖాస్తు ఫీజు చెల్లించాలి. ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు మహిళా అభ్యర్థులు ఫీజు చెల్లించవలసిన అవసరం లేదు.

**జనరల్ ఎబిలిటీ టెస్ట్ లో విభాగాలు :**

ఇంగ్లీష్ (200 మార్కులు), జనరల్ నాలెడ్జ్ (400 మార్కులు) ఉంటాయి. జనరల్ నాలెడ్జ్ నందు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలాజికల్ సైన్స్, హిస్టరీ-ఫ్రీడం మూమెంట్, జాగ్రఫీ, కరెంట్ అఫైర్స్ విభాగాలనుండి ప్రశ్నలుంటాయి. తప్పు సమాధానాలకు నెగిటివ్ మార్కులు ఉంటాయి.

**శిక్షణ :** ఆర్మీ, నావీ, ఎయిర్‌ఫోర్స్‌లో శిక్షణ పూర్తయిన వారికి ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ నుండి ఈ క్రింది డిగ్రీలు బహూకరిస్తారు.

1. ఆర్మీ కాడెట్లు - బి.ఎస్‌సి., బి.ఎస్‌సి (కంప్యూటర్స్), బి.ఎ.
2. నావెల్ కాడెట్లు - బి.టెక్
3. ఎయిర్‌ఫోర్స్ కాడెట్లు - బి.టెక్., బి.ఎస్‌సి., బి.ఎస్‌సి(కంప్యూటర్స్)

శిక్షణ కాలంలో రూ.56,100/-లు నెలకు స్టైఫండ్ లభిస్తుంది.

**ముఖ్య తేదీలు :**

- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం : ది.11-12-2024
- దరఖాస్తు చివరి తేదీ : ది. 31-12-2024
- దరఖాస్తు సవరణ తేదీలు : ది. 1-1-2025 నుండి ది. 7-1-2025 వరకు
- పరీక్ష తేదీ : ది. 13-4-2025
- కోర్సు ప్రారంభ తేదీ : ది. 1-1-2026

శిక్షణ పూర్తి చేసుకున్నవారికి ఆర్మీలో లెఫ్టినెంట్, నేవీలో సబ్ లెఫ్టినెంట్, ఎయిర్‌ఫోర్స్‌లో ఫ్లయింగ్ ఆఫీసర్స్, పైలెట్ వంటి ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు. ఇవి లెవెల్-10కు సంబంధించినవి. నెలకు లక్ష రూపాయలకు పైగా వేతనం, ఇతర అలవెన్స్‌లు ఉంటాయి. ప్రతిభ, అనుభవం ఆధారంగా ప్రమోషన్లు ఉంటాయి.

**అర్హత మార్కులు :**

రాత పరీక్షలో సబ్జెక్టుల వారీగా అర్హత మార్కులుంటాయి. ఎన్‌డిఏ పరీక్ష ముఖ్యంగా ఇంటర్ ఎమ్‌పిసి గ్రూప్ అభ్యర్థులకు అనుకూలంగా ఉంటుంది. దీనికి ప్రిపేరైన వారు ఇతర డిఫెన్స్, యస్‌యస్‌సి పరీక్షలు కూడా సులభంగా రాయవచ్చు.

**ప్రిపరేషన్ విధానం :**

- నోటిఫికేషన్‌లో పూర్తి సిలబస్ ఇచ్చారు. దీని ఆధారంగా అభ్యర్థులు ప్రిపేరవ్వాలి.
- సిబిఎస్‌సి సిలబస్‌లో 8,9,10 తరగతుల పుస్తకాలు క్షుణ్ణంగా చదవాలి. 11,12 తరగతుల పుస్తకాలను కూడా ప్రిపేరవ్వాలి.
- పాత ప్రశ్నాపత్రాలను సేకరించి వాటి ఆధారంగా ముఖ్యమైన విభాగాలకు స్వంత నోట్స్ రాసుకోవాలి.
- వీలైనన్ని నమూనా ప్రశ్నాపత్రాలను ప్రాక్టీస్ చేయాలి.
- నెగిటివ్ మార్కులున్నందున తెలియని ప్రశ్నలను వదిలివేయడం మంచిది.
- సమయపాలన చాలా ముఖ్యమైనది.
- కరెంట్ అఫైర్స్‌కు పరీక్ష ముందు సంవత్సరం వరకు గల అంశాలను పరిశీలించి నోట్సు రాసుకోవాలి.

# సాధారణ డిగ్రీతో సైనిక ఉద్యోగం

**ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్సుల్లో ఉద్యోగ అవకాశాలు పొందే సువర్ణావకాశం కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ కల్పిస్తుంది. ఈ పరీక్షలో చూపిన ప్రతిభతో త్రివిధ దళాలలో ఉన్నతోద్యోగాలను సొంతం చేసుకోవచ్చు. ఈ పరీక్షలకు ప్రతీ సంవత్సరం రెండు లక్షల మంది హాజరౌతారు.**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తోన్న కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(CDSE) తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో ప్రతిభ చూపిన వారు శిక్షణ అనంతరం త్రివిధ దళాల్లో మంచి వేతనంతో ఉద్యోగాలు పొందొచ్చు. డిగ్రీ పూర్తిచేసుకున్న అవివాహిత పురుషులు, మహిళలు జనవరి 9వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

**విద్యార్హత:**

మిలిటరీ అకాడెమీ, ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడెమీ పోస్టులకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సరిపోతుంది. నేవల్ అకాడెమీ ఉద్యోగాలకు ఇంజినీరింగ్ ఉత్తీర్ణులు అర్హులు. ఏయిర్ ఫోర్స్ పోస్టులకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ చదివుండాలి. ఓటీఏ ఎస్ఎస్-సీ నాన్ టెక్నికల్ పోస్టులకు మాత్రమే మహిళలు అర్హులు. ఫైనలియర్ పరీక్షలు రాసి, ఫలితాల కోసం ఎదురు చూస్తున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.

**వయసు:**

ఇండియన్ మిలటరీ అకాడెమీ, నేవల్ అకాడెమీలకు జనవరి 2, 2001 కంటే ముందు, జనవరి 1, 2006 తర్వాత జన్మించినవారు అనర్హులు. ఎయిర్ ఫోర్స్



అకాడమీ పోస్టులకు జనవరి 2, 2001 కంటే ముందు, జనవరి 1, 2005 తర్వాత జన్మించినవారు అనర్హులు. ఆఫీసర్స్ ట్రెనింగ్ అకాడెమీ పోస్టులకు జనవరి 2, 1999 కంటే ముందు, జనవరి 1, 2005 తర్వాత జన్మించినవారు అనర్హులు.

**ఎంపిక ప్రక్రియ:**

రెండు దశల్లో ఉంటుంది. మొదటి దశలో రాతపరీక్ష, ఇంటెలిజెన్స్ అండ్ పర్సనాలిటీ టెస్ట్, ఇంటర్వ్యూ, వైద్య పరీక్ష తదితరాల ఆధారంగా అభ్యర్థులకు ఎంపిక చేస్తారు.

**పరీక్ష విధానం:**

ఒక్కో పేపర్‌కు వంద చొప్పున మొత్తం 300 మార్కులకు ఇంగ్లిష్, జనరల్ నాలెడ్జ్, ఎలిమెంటరీ మ్యాథమేటిక్స్ విభాగాల్లో ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు వ్యవధి 2 గంటలు. ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడెమీ (ఓటీఏ) పోస్టులకు దరఖాస్తు చేసుకున్నవారు మ్యాథ్స్ పేపర్ రాయనవసరం లేదు.

**ఇంటర్వ్యూ:**

ఇంటర్వ్యూకి 300 మార్కులు కేటాయించారు. కేవలం ఓటీఏ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నవారికి ఇది 200 మార్కులకు ఉంటుంది.

**శిక్షణ, ఉద్యోగం:**

అభ్యర్థులు తమ ప్రాధాన్యం, మెరిట్ ప్రకారం ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, ఓటీఏ వీటిలో ఏదో ఒక చోట అవకాశం పొందుతారు. మిలటరీ అకాడెమీకి ఎంపికైనవాళ్లకు ఇండియన్ మిలటరీ అకాడమీ డెహ్రాడూన్‌లో శిక్షణ ఉంటుంది. నేవల్ అకాడెమీలో చేరినవాళ్లకు కేరళలోని ఎజిమాలలో శిక్షణ నిర్వహిస్తారు. ఎయిర్ ఫోర్స్ అకాడెమీకి ఎంపికైనవారికి పైలట్ శిక్షణ హైదరాబాద్‌లో ఉంటుంది. ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడమీ పోస్టులకు ఎంపికైనవారికి చెన్నైలో శిక్షణ ఉంటుంది. శిక్షణ పూర్తిచేసుకున్నవారికి ఆర్మీ, ఓటీఏలో లెఫ్టినెంట్, నేవీలో సబ్ లెఫ్టినెంట్, ఎయిర్ ఫోర్స్‌లో ఫ్లయింగ్ ఆఫీసర్ హోదాతో కెరియర్ ప్రారంభించవచ్చు.

**దరఖాస్తు ఫీజు:**

- మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు లేదు. మిగిలినవారు రూ.200 చెల్లించాలి.

**దరఖాస్తు విధానం:**

- ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాలి.

**ముఖ్య తేదీలు**

- దరఖాస్తు తేదీలు: డిసెంబర్ 20, 2023 నుంచి జనవరి 09, 2024 వరకు.
- దరఖాస్తు సవరణ తేదీలు: జనవరి 10, 2024 నుంచి జనవరి 16, 2024 వరకు
- పరీక్ష తేదీ: ఏప్రిల్ 21, 2024.

**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:**

- హైదరాబాద్, వరంగల్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం.
- పూర్తి వివరాలకు వెబ్‌సైట్: https://upsc.gov.in చూడండి.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP JULY

**1. ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం 'ముఖ్యమంత్రి మాఝీ లడ్కీ బహిన్' పథకాన్ని ప్రారంభించింది?**
1. మహారాష్ట్ర 2. ఒడిశా
3. గుజరాత్ 4. కేరళ

**2. ఇటీవల, యూరోపియన్ కౌన్సిల్ ఆఫ్ యూరోపియన్ యూనియన్ యొక్క కొత్త అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు?**
1. చార్లెస్ మిచెల్
2. ఆంటోనియో కోస్టా
3. హెర్మన్ వాన్ రోమ్‌పూయ్
4. వాన్ డెర్ లేయన్

**3. ఆకస్మిక వరదల కారణంగా ఇటీవల వార్తల్లో కనిపించిన నయోమా-చుషుల్ ప్రాంతం ఏ రాష్ట్రం/UTలో ఉంది?**
1. అస్సాం 2. సిక్కిం
3. లడఖ్ 4. ఉత్తరాఖండ్

**4. ఇటీవల, ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ సమావేశం ఎక్కడ జరిగింది?**
1. చైనా 2. ఫ్రాన్స్
3. ఇండోనేషియా 4. సింగపూర్

**5. స్వాల్‌బార్డ్, ఇటీవల వార్తల్లో కనిపించింది, ద్వీప సమూహం ఏ సముద్రంలో ఉంది?**
1. ఆర్కిటిక్ మహాసముద్రం
2. హిందూ మహాసముద్రం
3. అట్లాంటిక్ మహాసముద్రం
4. పసిఫిక్ మహాసముద్రం

**6. ఇటీవల వార్తల్లో కనిపించే మినామిటోరిషిమా ద్వీపం ఏ సముద్రంలో ఉంది?**
1. అట్లాంటిక్ మహాసముద్రం
2. హిందూ మహాసముద్రం
3. పసిఫిక్ మహాసముద్రం
4. ఆర్కిటిక్ మహాసముద్రం

**7. ఇటీవల, ఏ రాష్ట్ర ప్రభుత్వం 'ముఖ్యమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' పథకాన్ని ప్రారంభించింది?**
1. బీహార్ 2. ఒడిశా
3. గుజరాత్ 4. రాజస్థాన్

**8. ఇటీవల వార్తల్లో కనిపించే అమీబిక్ మెనింగో ఎన్సెఫాలిటిస్ అంటే ఏమిటి?**
1. సాధారణ జలుబు
2.కేంద్ర నాడీ వ్యవస్థ యొక్క అరుదైన, సాధారణంగా ప్రాణాంతకం
3. ఒక రకమైన క్యాన్సర్
4. ఊపిరితిత్తుల బ్యాక్టీరియా సంక్రమణ

**9. ఇటీవల, ఏ దేశం తన మొత్తం జంతుజాలం యొక్క చెక్‌లిస్ట్‌ను సిద్ధం చేసిన ప్రపంచంలో మొట్టమొదటి దేశంగా అవతరించింది?**
1. భూటాన్ 2. భారతదేశం
3. నేపాల్ 4. మయన్మార్

**10. దక్షిణాఫ్రికా జట్టును ఓడించి 9వ ICC పురుషుల T-20 ప్రపంచకప్‌ను ఏ జట్టు గెలుచుకుంది?**
1. భారతదేశం 2. ఆఫ్ఘనిస్తాన్
3. ఆస్ట్రేలియా 4. న్యూజిలాండ్

**11. ఇటీవల, భారతదేశం యొక్క గ్రీన్ హైడ్రోజన్ కార్యక్రమాలకు మద్దతుగా 1.5 బిలియన్ల రుణాన్ని ఏ సంస్థ ఆమోదించింది?**
1. ప్రపంచ బ్యాంకు
2. అంతర్జాతీయ ద్రవ్య నిధి
3. పునర్నిర్మాణం మరియు అభివృద్ధి కోసం అంతర్జాతీయ బ్యాంక్
4. అంతర్జాతీయ అభివృద్ధి సంఘం

**12. ఇటీవల, స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ రీసెర్చ్ ఏజెన్సీ (SERA) మానవ అంతరిక్షయాన కార్యక్రమానికి భాగస్వామి దేశంగా ఏ దేశాన్ని ప్రకటించింది?**
1. ఆస్ట్రేలియా 2. భారతదేశం
3. జపాన్ 4. పాకిస్తాన్

**13. భారత సైన్యం ఇటీవల ఏ దేశ సైన్యంతో కలిసి 'మైత్రీ' అనే సంయుక్త సైనిక విన్యాసాన్ని నిర్వహించింది?**
1. ఇండోనేషియా 2. ఈజిప్ట్
3. థాయిలాండ్ 4. వియత్నాం

**14. ఇటీవల, ఆఫ్ఘనిస్తాన్‌పై ఐక్యరాజ్యసమితి మూడవ సమావేశం ఎక్కడ జరిగింది?**
1. దోహా, ఖతార్
2. అస్తానా, కజాఖ్స్తాన్
3. న్యూఢిల్లీ, భారతదేశం
4. బిష్కెక్, కిర్గిజ్స్తాన్

**15. మార్స్ ఒడిస్సీ ఆర్బిటర్‌ని ఉపయోగించి మన సౌర వ్యవస్థలో ఒలింపస్ మోన్స్ అనే అతిపెద్ద అగ్ని పర్వతం యొక్క పురాణ వీక్షణను ఇటీవల ఏ సంస్థ సంగ్రహించింది?**
1. రోకోస్మోస్ 2. జాక్సా
3. NASA 4. CNSA

**16. ఇటీవల, డిక్ స్కూఫ్ ఏ దేశానికి ప్రధానమంత్రిగా నియమితులయ్యారు?**
1. నెదర్లాండ్స్ 2. ఐర్లాండ్




3. పోలాండ్ 4. వియత్నాం

**17. ఇండియా-మంగోలియా జాయింట్ మిలిటరీ ఎక్సర్‌సైజ్ 'సంచార ఏనుగు' 16వ ఎడిషన్ ఎక్కడ జరిగింది?**
1. కోల్‌కతా, పశ్చిమ బెంగాల్
2. ఉలాన్‌బాటర్, మంగోలియా
3. ఉమ్రోయ్, మేఘాలయ
4. గౌహతి, అస్సాం

**18. ఇటీవల వార్తలలో కనిపించే తక్కువ- ఫ్రీక్వెన్సీ ARray (LOFAR) యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?**
1. భూమి యొక్క ప్రధాన భాగాన్ని అధ్యయనం చేయడానికిజి
2. తక్కువ రేడియో ఫ్రీక్వెన్సీల వద్ద విశ్వాన్ని పరిశీలించడానికి
3. వాతావరణ మార్పులను పర్యవేక్షించడానికి
4. ఉల్క కదలికలను ట్రాక్ చేయడానికి

**19. ఇటీవల వార్తల్లో కనిపించే 'సెన్నా స్పెక్టబిలిస్' అంటే ఏమిటి?**
1. ఇన్వాసివ్ ప్లాంట్
2. చేపల జాతులు
3. సాంప్రదాయ నీటిపారుదల పద్ధతి
4. కమ్యూనికేషన్ ఉపగ్రహం

**20. ఇటీవల వార్తలలో కనిపించే డౌన్ సిండ్రోమ్ అంటే ఏమిటి?**
1. క్రోమోజోమ్‌లు లేకపోవడం వల్ల ఏర్పడే జన్యుపరమైన రుగ్మత
2. అదనపు క్రోమోజోమ్ లేదా క్రోమోజోమ్ ముక్క వల్ల ఏర్పడే పరిస్థితి
3. నాడీ వ్యవస్థను ప్రభావితం చేసే వైరల్ ఇన్ఫెక్షన్
4. ఒక రకమైన కండరాల బలహీనత

**21. సిక్కింలో పెద్ద ఏలకుల వ్యాధులను గుర్తించడం మరియు వర్గీకరించడం కోసం AI సాధనాలను అభివృద్ధి చేయడానికి ఇటీవల ఏ రెండు సంస్థలు ఎంఓయూపై సంతకం చేశాయి?**
1. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (NIC) మరియు స్పైసెస్ బోర్డ్ ఆఫ్ ఇండియా
2. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ICAR) మరియు స్పైసెస్ బోర్డ్ ఆఫ్ ఇండియా
3. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (NIC) మరియు వ్యవసాయ మంత్రిత్వ శాఖ
4. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ISRO) మరియు స్పైసెస్ బోర్డ్ ఆఫ్ ఇండియా

**22. ఇటీవల, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (SCO) యొక్క కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ స్టేట్ యొక్క 24వ సమావేశం ఎక్కడ జరిగింది?**
1. టెహ్రాన్, ఇరాన్ 2. అస్తానా, కజకిస్తాన్
3. బీజింగ్, చైనా 4. న్యూఢిల్లీ, భారతదేశం

**23. ఇటీవల, ఏ ప్రభుత్వ సంస్థ 'సంపూర్ణత అభియాన్'ని ప్రారంభించింది?**
1. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్
2. నాబార్డ్ 3. నీతి ఆయోగ్
4. ఆర్థిక మంత్రిత్వ శాఖ

**24. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ కమిటీ 46వ సెషన్‌ను ఏ దేశం నిర్వహిస్తోంది?**
1. ఆస్ట్రేలియా 2. ఫ్రాన్స్
3. భారతదేశం 4. రష్యా

**25. ఇటీవల వార్తలలో ప్రస్తావించబడిన 'జంక్ DNA అంటే ఏమిటి?**
1. ప్రోటీన్లకు కోడ్ చేసే DNA ప్రాంతాలు
2. DNA యొక్క నాన్‌కోడింగ్ ప్రాంతాలు
3. సెల్యులార్ శ్వాసక్రియలో DNA ఉపయోగించబడుతుంది
4. పూర్తిగా పనిచేసే DNA

**26. రోడ్డు సమస్యల పరిష్కారం కోసం ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం 'లోక్‌పథ్ మొబైల్ యాప్'ని ప్రారంభించింది?**
1. మధ్యప్రదేశ్ 2. ఉత్తర ప్రదేశ్
3. రాజస్థాన్ 4. గుజరాత్

**27. ఇటీవల, హేమంత్ సోరెన్ ఏ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు?**
1. ఒడిషా 2. జార్కండ్
3. బీహార్ 4. మధ్యప్రదేశ్

28. ఇటీవల, గ్లోబల్ కాన్క్లేవ్ ఆన్ ప్లాస్టిక్ రీసైక్లింగ్ అండ్ సస్టైనబిలిటీ(GCPRS) ఎక్కడ ప్రారంభించబడింది?
1. హైదరాబాద్ 2. బెంగళూరు
3. న్యూఢిల్లీ 4. చెన్నై

**29. ఇటీవల, సర్ కీర్ స్టార్మర్ ఏ దేశానికి కొత్త ప్రధానమంత్రిగా నియమితులయ్యారు?**
1. యునైటెడ్ కింగ్‌డమ్
2. ఆస్ట్రేలియా 3. న్యూజిలాండ్
4. పోలాండ్

**30. ఇటీవల వార్తలలో చూసిన డురాండ్ కప్ ఏ క్రీడలకు సంబంధించినది?**
1. బాస్కెట్‌బాల్ 2. హాకీ
3. క్రికెట్ 4. ఫుట్‌బాల్

**31. ఇటీవల, సముద్ర భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో షిప్ ట్రాజెక్టరీ ప్రిడిక్షన్ టూల్‌ను అభివృద్ధి చేయడానికి ఇండియన్ రిజిస్టర్ ఆఫ్ షిప్పింగ్‌తో ఏ ఇన్‌స్టిట్యూట్ ఒప్పందం కుదుర్చుకుంది?**
1. IIT రూర్కీ 2. IIT బాంబే
3. IIT అహ్మదాబాద్ 4. IIT ఢిల్లీ

**32. ఇటీవల, నేషనల్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (NCPCR) ఏ రాష్ట్రంలోని మైకా మైన్‌లను బాల కార్మికులు రహితంగా ప్రకటించింది?**
1. మధ్యప్రదేశ్ 2. జార్కండ్
3. ఒడిషా 4. గుజరాత్

**33. ఇటీవల, మసౌద్ పెజెష్కియాన్ ఏ దేశానికి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?**
1. ఇరాక్ 2. ఖతార్
3. ఈజిప్ట్ 4. ఇరాన్

**34. కజిరంగా నేషనల్ పార్క్, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ రాష్ట్రంలో ఉంది?**
1. నాగాలాండ్ 2. మణిపూర్
3. పశ్చిమ బెంగాల్
4. అస్సాం

**35. ఇటీవల వార్తలలో చూసిన కృష్ణ రాజ సాగర డ్యామ్ ఏ రాష్ట్రంలో ఉంది?**
1. మహారాష్ట్ర 2. కర్ణాటక
3. మధ్యప్రదేశ్ 4. తెలంగాణ

**36. ఇటీవల, 15వ అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డుల కమిటీ 2024కి గానూ ఉత్తమ వ్యవసాయ రాష్ట్ర అవార్డుతో ఏ రాష్ట్రాన్ని సత్కరించింది?**
1. మహారాష్ట్ర 2. గుజరాత్
3. మధ్యప్రదేశ్ 4. ఉత్తర ప్రదేశ్

**37. ప్రాజెక్ట్ పరి (పబ్లిక్ ఆర్ట్ ఆఫ్ ఇండియా)ని ఇటీవల ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?**
1. రక్షణ మంత్రిత్వ శాఖ
2. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ
3. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ
4. వ్యవసాయ మంత్రిత్వ శాఖ

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 1)1 | 2)2 | 3)3 | 4)4 | 5)1 |
| 6)3 | 7)4 | 8)2 | 9)2 | 10)1 |
| 11)1 | 12)2 | 13)3 | 14)4 | 15)3 |
| 16)1 | 17)3 | 18)2 | 19)1 | 20)2 |
| 21)1 | 22)2 | 23)3 | 24)3 | 25)2 |
| 26)1 | 27)2 | 28)3 | 29)1 | 30)4 |
| 31)2 | 32)2 | 33)4 | 34)4 | 35)2 |
| 36)1 | 37)2 | | | |

**Dr. P. Harish,**
Director
**Perfect Academy,**
**Hyderabad.**




# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING Missing Number

(Continued from last week...)

19. Find the missing number ?




a. 65 b. 68
c. 73 d. 76

Ans. :
Picture (1) analysis
(9x3) + (4x5) + (7x2) = 27+20+14 = 61
Picture (2) analysis
(6x6) + (3x8) + (4x7) = 36+24+28 = 88
Picture (3) analysis
(5x3) + (6x7) + (2x8) = 15+42+16 = 73
Now, missing number is 73.

20. Find the missing number ?
a. 3 b. 4

| | | |
|---|---|---|
| 27 | 6 | 9 |
| 45 | 3 | 8 |
| 18 | 4 | ? |


c. 5 d. 6

Ans. :
Row (1) : 9-6=3x9=27
Row (2) : 8-3=5x9 = 45
Row (3) : (?-4)x9=18;
?-4=18/9=2; ?=2+4=6.
So, missing number is 6.

21. Find the missing Number if 2+2=5, 3+3=7, 3+6=11, then find the value of 5+25=?
a. 35 b. 32
c. 37 d. 40

Ans. :
Now 2+2=5
2+2=4+1=5.
Now 3+3=7, 3+3=6+1=7.
Now3+6=11
3x3+2=9+2=11.
Now 5+25=?
5+25=30+5=35.
Now, missing number is 35.


22. Find the value of missing number ?




a. 20 b. 24
c. 25 d. 26

Ans. :
$7^2$=7x7=49---> 4x9=36.
$8^2$=8x8=64---> 6x4=24
Now missing number is 24.


23. Find the missing number in the circle ?




a. 13 b. 15
c. 17 d. 19

Ans. :
If the above circle is divided horigentally into two parts, adding bottom level numbers is :
11+9+3+7=30
Top level numbers = 4+5+6+?
15+?=30 (Bottom part total)
?=30-15.
Hence, Top level part missing number is 15.


24. Findout the missing number ?




a. 12 b. 14
c. 16 d. 18

Ans.:
Picture (1)
$8^2$-$6^2$=64-36=28.
28+2=30
Picture(2) :
$13^2$-$12^2$=169-144=25
25+3=28
Picture (3) :
$4^2$-$2^2$=16-4=12
12+4=16
Now missing number is 16.


25. Find out the missing number?




a. 5 b. 3 c. 7 d. 4

Ans. :
Picture (1) :
27/9=3; 3-2=1.
Picture (2) :
35/7=5; 5-3=2
Picture (3) :
36/4=9; 9-4=5
Now missing number is 5.

26. Insert the missing character depicted by ?
a. 64
b. 60
c. 35
d. 49




Ans. :
$1^3$=1x1x1=1
$2^3$=2x2x2=8
$3^3$=3x3x3=27
similarly, $4^3$=4x4x4=64
Now, missing in circle is 64.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College (Autonomous),
Madanapalli

# డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



**చెరువులు - భూగర్భ జలాలు**

**1. నీరటి అనగా......**
1. బావుల నీరు సక్రమ వినియోగానికై ఏర్పాటైన వ్యక్తి
2. చెరువుల నీరు సక్రమ వనియోగానికై నియమింపబడే వ్యక్తి.
3. నది నీరు వాడుకకై నియమింపబడే వ్యక్తి
4. త్రాగునీటి సక్రమ సరఫరాకై వినియోగించే వ్యక్తి

**2. లభించిన ఆధారాల ప్రకారం ఏ కాలంలో చెరువులు నిర్మించినట్లు తెలుస్తుంది?**
1. బృహత్ శిలాయుగం. 2. నవీన శిలాయుగం
3. తామ్ర శిలాయుగం 4. ఇనుప యుగం

**3. క్రింది వాటిలో సరియైనది కాదు?**
1. భూగర్భ జలమట్టాలు వానాకాలంలో పైకి వస్తాయి.
2. భూగర్భ జలమట్టాలు ఎండా కాలంలో అడుగుకు పోతాయి.
3. భూగర్భ జలమట్టాలు స్థిరంగా ఉంటాయి.
4. భూగర్భ జలమట్టాలు అన్నిచోట్ల ఒకే స్థాయిలో ఉండవు.

**4. క్రింది వాటిని జతపరుచుము**
1. రాక్ ఫిల్ డ్యామ్ ఎ. నీటి ప్రవాహానికి అడ్డుగా రాళ్ళు పెట్టడం
2. చెక్ డ్యాం బి. నీటి ప్రవాహానికి అడ్డుగా డ్యామ్ కట్టడం
3. ఫర్రోయింగ్ సి. కొండవాలుకు గాడులు చేయడం
4. కాంటూర్ బండింగ్ డి. పొలాలగట్ల ఎత్తు పెంచడం

1. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
2. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

**5. జలస్తరం అనగా.............**
1. గట్టి రాతిపొర
2. భూమిలోని రాతిపొరల మధ్య చేరిన నీటిపొర
3. భూమి పై రాతిపొరల మధ్య చేరిన నీటిపొర
4. మృధువైన రాతి పొర

**6. ఉమ్మడి నీటి వనరుగా భావించబడేదేది?**
1. సాధారణ బావి 2. గొట్టపు బావి
3. చెరువు 4. పైవన్నీ

**7. క్రింది వాటిని పరిశీలింపుము**



ప్రతిపాదన (ఎ) : చెరువులను ప్రధానంగా తెలంగాణలో కాకతీయ రాజులు నిర్మించారు.
కారణం (ఆర్) : కాకతీయ రాజుల నినాదం ఒక చెరువు, ఒక నగరం, ఒక దేవాలయం.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**8. భూమట్టం దిగువున నీరు నిలిచే స్థానము**
1. మృదువైన రాతి పొరపై
2. రాతిపగుళ్ళపై 3. పగిలిన రాతి పొరపై
4. కఠినమైన గ్రానైట్ పొరపై

**9. దీనివలన భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఎక్కువ?**
1. భూ ఉపరితలం క్రింది నీటిని ఎక్కువగా తోడేయడం వలన.
2. భూ ఉపరితలం పై నీటి వేగాన్ని తగ్గించుట వలన.
3. రాళ్ళు, గడ్డి, చెట్లు లేకుండా చేయుట వలన.
4. భూ ఉపరితలం పై నీటి వేగాన్ని పెంచట వలన.

**10. ఫ్లోరోసిస్ వ్యాధి దీనివలన ఏర్పడును**
1. శుద్ధి చేసిన నీరు త్రాగుట వలన
2. వరద సమయంలో కలుషిత నీరు త్రాగుట వలన
3. శుద్ధి చేయని నీరు త్రాగుట వలన
4. అంటువ్యాధుల వలన.

**11. క్రింది వాటిని జతపరుచుము**
1. జలస్తరం ఎ. భూమిలోని రాతిపొరల మధ్య గల నీటిపొర
2. మృదువైన రాతిపొర బి. నీటిని పీల్చుతుంది
3. కఠిన రాతిపొర సి. నీటిని ఇంకనీయదు
4. నీటిలోని ఫ్లోరైడ్ డి. ఎముకల వ్యాధులను కలుగజేస్తుంది.

1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-డి,2-సి,3-బి,4-ఎ
3. 1-సి,2-డి,3-బి,4-ఎ
4. 1-బి,2-డి,3-ఎ,4-సి

**12. ఈర్లదేవి చెరువు ఏ జిల్లాలో ఉన్నది?**
1. నల్గొండ 2. మహబూబ్‌నగర్
3. భువనగిరి 4. సూర్యపేట

**13. నీటి రుచి, స్వభావం**
1. అన్ని చోట్లా స్థిరంగా ఉంటుంది.
2. నీటిలో కలిసే ఖనిజ లవణాలపై ఆధారపడి ఉంటుంది.
3. నీటిలో కలిసే ఖనిజ లవణాలపై ఆధారపడి ఉండదు.
4. అన్నిచోట్లా ఒకే రకంగా ఉంటుంది.

**14. క్రింది వానిలో సాంప్రదాయంగా చేపలు పట్టే కులాలు, తెగలు**
ఎ. బెస్త బి. గంగపుత్ర
సి. గూండ్ల డి. ముదిరాజ్
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**15. రామప్ప చెరువు ఏ జిల్లాలో ఉన్నది?**
1. ములుగు 2. మహబూబాబాద్
3. జయశంకర్ భూపాల పల్లి 4. జనగాం.

**జవాబులు :**
1)2, 2)1, 3)3, 4)4, 5)2, 6)3, 7)1, 8)4, 9)2, 10)3, 11)1, 12)4, 13)2, 14)4, 15)3



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**డిసెంబరు 9 - డిసెంబరు 15**

- అతి పిన్న వయసులోనే ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా దొమ్మరాజు గుకేశ్ రికార్డు సృష్టించాడు. డిఫెండింగ్ ఛాంపియన్ చైనాకు చెందిన డింగ్ లిరెన్‌తో జరిగిన తుది పోరులో విజేతగా నిలిచి ఫిడె ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ గుకేశ్ సొంతం చేసుకున్నాడు.
- ఫ్రాన్స్ తదుపరి ప్రధానిగా మధ్యేవాద మిత్రపక్ష సభ్యుడు ఫ్రాంకోయిస్ బేరోను ఎంపిక చేసినట్లు అధ్యక్షుడు ఇమాన్యుయల్ మాక్రాన్ ప్రకటించారు.
- అమెరికా అధ్యక్షునిగా ప్రమాణం చేయబోతున్న డొనాల్డ్ ట్రంప్ 'టైమ్స్' మ్యాగజైన్ 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా రెండోసారి ఎంపికయ్యారు.
- బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచీ నివేదిక ప్రకారం మస్క్ సంపద మొత్తం నికర విలువ 439.2 బిలియన్ డాలర్లకు చేరటంతో ఆ ఘనత సాధించిన ఏకైక వ్యక్తిగా మస్క్ చరిత్ర సృష్టించారు. ఇప్పటి వరకు ఎవరూ కూడా 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లో లేరు.
- బషన్ యారో పేరిట సిరియావ్యాప్తంగా సైనిక ఆపరేషన్ చేపట్టిన ఇజ్రాయెల్ రక్షణ దళాలు(ఐడీఎఫ్) అసద్ పాలనకు చెందిన 70 నుంచి 80 శాతం ఆయుధ సంపత్తిని ధ్వంసం చేసింది.
- అమెరికా సివిల్ రైట్స్ అటార్నీగా హర్మీత్ దిల్లాన్ ను నియమించారు.
- సిరియాలో తిరుగుబాటుదళాల ఆక్రమణతో దేశాన్ని వీడిన మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అస్సద్‌కు రష్యా రాజకీయ ఆశ్రయం కల్పించింది.
- ఐఎన్ఎస్ తుషిల్ యుద్ధనౌకను ఇండియాకు రష్యా అప్పగించింది.
- రష్యా-ఉక్రెయిన్ తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలని అమెరికా తదుపరి అధ్యక్షుడు ట్రంప్ పిలుపునిచ్చారు.
- దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఈ నెల 3న దేశంలో 'మార్షల్ లా'(సైనిక పాలన) విధించడాన్ని తీవ్రంగా తప్పుబడుతు చట్టసభలో యోల్‌కు వ్యతిరేకంగా అభిశంసన తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఫలితంగా యోన్ తన విధుల నుంచి సస్పెండ్ అయ్యారు
- అవినీతి కేసులో విచారణ కోసం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ(75) కోర్టుకు హాజరయ్యారు.

## రాష్ట్రీయం

**డిసెంబరు 9 - డిసెంబరు 15**

- రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం కల్పించడానికి ఏపీ ప్రభుత్వం రూపొందించిన స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో ఆవిష్కరించారు. ప్రస్తుతం 3వేల డాలర్లకంటే తక్కువగా తలసరి ఆదాయం ఉందని, 2047 నాటికి 42 వేల డాలర్లకు తలసరి ఆదాయం పెరగాలన్నది తమ లక్ష్యమని చంద్రబాబు వివరించారు.
- దక్షిణ మధ్య రైల్వేకు ఆరు నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డులు వచ్చినట్టు రైల్వే అధికారులు వెల్లడించారు.
- మహానది జల వివాదాల ట్రిబ్యునల్ చైర్మన్‌గా జస్టిస్ బేలా ఎం త్రివేది నియమితులయ్యా రు.
- పెద్దపల్లి జిల్లా మంథని మండలం చిల్లపల్లికి జాతీయ పంచాయతీ పురస్కారం వరించింది.
- ఇంధన పొదుపు, సామర్థ్యంలో ఏపీఈఈఎస ఎల్(రాష్ట్ర ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్) జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2024ను దక్కించుకుంది.
- సినీనటుడు అల్లు అర్జున్ హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట, మహిళ మృతి కేసులో అరెస్టయి రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడ

## జాతీయం

**డిసెంబరు 9 - డిసెంబరు 15**

- రోడ్డు ప్రమాదాల్లో ఏటా 1,78,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వీరిలో 60 శాతం మంది 18-34 ఏళ్ల మధ్య వయస్కులే. అత్యధిక రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్న 4 రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్‌లో 23,652, తమిళనాడులో 18,347, మహారాష్ట్రలో 15,366,, మధ్యప్రదేశ్‌లో 13,798 ప్రమాదాలు జరిగాయన్నారు.
- భారత దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ చేపట్టారు. ప్రధాని నరేంద్రమోదీ 75 ఏళ్ల రాజ్యాంగ యాత్ర ఓ గొప్ప ప్రయాణమని అన్నారు.
- దేశ ప్రజాస్వామ్యం ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. అందుకే భారతదేశాన్ని ఇప్పుడు ప్రజాస్వామ్య మాతగా పిలుస్తున్నారని చెప్పారు.
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ (28వ ర్యాంక్), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సీఈవో రోషిణీ నాడార్ మల్హోత్రా (81వ ర్యాంక్), భారత్‌లో వ్యక్తిగతంగా అత్యంత సంపన్నురాలిగా నిలిచిన కిరణ్ మజుందార్ షా (91వ ర్యాంక్)లు ఫోర్బ్స్ జాబితాలో చోటు దక్కించుకున్నారు.








- 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' నిర్వహించేందుకు వీలుగా రెండు బిల్లులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వచ్చే వారమే ఈ ముసాయిదా బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తున్నది. రాజ్యసభలో జమిలి బిల్లుల ఆమోదానికి 164 మంది ఎంపీల మద్దతు అవసరం కాగా, ఎన్డీఏ బలం 125 మాత్రమే ఉంది.దీనికి తోడు జమిలి ఎన్నికల బిల్లుకు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అవసరం. ప్రస్తుతం 20 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉన్నందున రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం సులభమే.
- బృందావన్‌లో ఇస్కాన్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తుందని
- మతపరమైన ప్రార్థనా స్థలాలను సర్వే చేయాలని కోరుతూ కొత్తగా దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించరాదని ప్రస్తుతం విచారణలో ఉన్న పిటిషన్లపై తాత్కాలిక లేదా తుది ఉత్తర్వు
- అమృత్ భారత్ స్కీమ్ కింద కాజీపేట రైల్వే స్టేషన్ అభివృద్ధి: అశ్వినీ వైష్ణవ్


మంత్రి వైష్ణవ్ తెలిపారు.

- 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్‌స్టేషన్.. ప్రకటించిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్..!
- ఐక్యరాజ్యసమితి (ఐరాస) అత్యున్నత పర్యావరణ పురస్కారం 'చాంపియన్స్ ఆఫ్ ఎర్త్ అవార్డ్'కు భారత్‌కు చెందిన ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త మాధ వ్ గాడ్గిల్ (82) ఎంపికయ్యారు.
- ఆధార్‌ను ఉచితంగా అప్‌డేట్ చేసుకునే గడువును యూఐడీఏఐ 2025 జూన్ 14 వరకు పొడిగిస్తున్నట్టు ప్రకటించారు.

డిసెంబరు 21వ తేదీని 'ప్రపంచ ధ్యాన దినోత్సవం'గా జరపాలని భారత్ సహా పలు దేశాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యూఎన్‌జీఏ) ఏకగ్రీవంగా ఆమోదించింది.

రైల్వే బోర్డు పనితీరును మెరుగుపరచేందుకు ఉద్దేశించిన రైల్వే (సవరణ) బిల్లు-2024కు లోక్‌సభ (Lok Sabha) బుధవారంనాడు ఆమోదం తెలిపింది.

# విద్య, ఉద్యోగ సమాచారం



**10వ తరగతి పరీక్షల షెడ్యూల్**

ఆంధ్రప్రదేశ్‌లో 10వ తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి 31 వరకు నిర్వహించనున్నారు. విద్యార్థులకు ఒత్తిడి లేకుండా రోజు విడిచి రోజు పరీక్షలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు.

AP SSC పరీక్షల షెడ్యూల్ 2025
మార్చి 17 - ఫస్ట్ లాంగ్వేజ్
మార్చి 19- సెకండ్ లాంగ్వేజ్
మార్చి 21- ఇంగ్లీష్
మార్చి 24 - గణితం
మార్చి 26- ఫిజిక్స్
మార్చి 28 - బయాలజీ
మార్చి 31 - సోషల్ స్టడీస్

**ఇంటర్ పరీక్షల షెడ్యూల్**

ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ కూడా విడుదల చేశారు.

ఏపీ ఇంటర్ ఫస్టియర్ పరీక్షల షెడ్యూల్ :
మార్చి 1వ తేదీ - పేపర్ 1 సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష
మార్చి 4వ తేదీ- పేపర్ 1 ఇంగ్లీష్ పేపర్ 1 పరీక్ష
మార్చి 6వ తేదీ- పార్ట్ 3లో మ్యాథ్స్ పేపర్ 1ఏ, బోటనీ పేపర్ 1, సివిక్స్ పేపర్ 1 పరీక్ష.
మార్చి 8వ తేదీ- మ్యాథ్స్ పేపర్ 1బి, జువాలజీ పేపర్ 1, హిస్టరీ పేపర్ 1 పరీక్ష.
మార్చి 11వ తేదీ- ఫిజిక్స్ పేపర్ 1, ఎకనామిక్స్ పేపర్ 1 .
మార్చి 13వ తేదీ- కెమిస్ట్రీ పేపర్ 1, కామర్స్ పేపర్ 1, సోషియాలజీ పేపర్ 1, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్ పేపర్ 1
మార్చి 17వ తేదీ- పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ 1, లాజిక్ పేపర్ 1, బ్రిడ్జి కోర్స్ మ్యాథ్స్ పేపర్ (బైపీసీ విద్యార్థుల కోసం) .
మార్చి 19వ తేదీ- మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ 1, జాగ్రఫీ



పేపర్ 1 పరీక్ష నిర్వహిస్తారు.

ఏపీ ఇంటర్ సెకండ్‌యర్ పరీక్షల షెడ్యూల్ :
మార్చి 3వ తేదీ- పేపర్ 2 సెకండ్ లాంగ్వేజ్ పేపర్ 2 .
మార్చి 5వ తేదీ- పార్ట్1లో ఇంగ్లీష్ పేపర్ 2 పరీక్ష .
మార్చి 7వ తేదీ- పార్ట్ 3లో మ్యాథ్స్ పేపర్ 2ఏ, బోటనీ పేపర్ 2, సివిక్స్ పేపర్ 2 పరీక్ష.
మార్చి 10వ తేదీ- మ్యాథ్స్ పేపర్ 2బి, జువాలజీ పేపర్ 2, హిస్టరీ పేపర్ 2 పరీక్షలు.
మార్చి 12వ తేదీ- ఫిజిక్స్ పేపర్ 2, ఎకనామిక్స్ పేపర్ 2 పరీక్షల.
మార్చి 15వ తేదీ- కెమిస్ట్రీ పేపర్ 2, కామర్స్ పేపర్ 2, సోషియాలజీ పేపర్ 2, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్ పేపర్ 2 పరీక్షలు.
మార్చి 18వ తేదీ- పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ 2, లాజిక్ పేపర్ 2, బ్రిడ్జి కోర్స్ మ్యాథ్స్ పేపర్ 2 (బైపీసీ విద్యార్థుల కోసం) పరీక్ష .
మార్చి 20వ తేదీ- మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ 2, జాగ్రఫీ పేపర్ 2 పరీక్షలు నిర్వహిస్తారు.

**జూన్ 15న నీట్ పీజీ పరీక్ష..**

నీట్ పీజీ 2025 పరీక్షను 2025 జూన్ 15వ తేదీన నిర్వహించనున్నట్లు నేషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు ప్రకటించింది. పరీక్షకు హాజరు కావాలనుకునే అభ్యర్థులు జులై 31, 2025 నాటికి ఇంటర్న్‌షిప్‌ను పూర్తి చేయాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 52,000 పీజీ సీట్ల కోసం సుమారు 2 లక్షల మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పోటీపడుతున్నారు.

**పీజీ మెడికల్ తొలి విడత కౌన్సెలింగ్ పూర్తి..**

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలోని 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కాలేజీల్లో ఎండీ, ఎంఎస్ పీజీ మెడికల్ నాన్ సర్వీస్ కేటగిరీ సీట్లకు నిర్వహించిన మొదటి విడత కౌన్సెలింగ్ పూర్తయ్యింది. మొత్తం 1722 సీట్లు తొలి విడత కౌన్సెలింగ్‌లో భర్తీ అయ్యాయని విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం తెలిపింది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా మెడికల్ కాలేజీల్లో డిసెంబరు 4వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోగా చేరే అవకాశం కల్పించింది. ఫస్ట్ ఇయర్ పీజీ మెడికల్ తరగతులు డిసెంబరు 20వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. సర్వీస్, యాజమాన్య సీట్ల ప్రవేశాల వివరాలు కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

**సీహెచ్ఎస్ఎల్ అదనంగా 242 ఖాళీలు**

ఇంటర్మీడియట్ అర్హతతో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 'కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవల్ ఎగ్జామినేషన్-2024' (సీహెచ్ఎస్ఎల్) పరీక్ష నోటిఫికేషన్ కింద వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు, మంత్రిత్వ శాఖలు, ట్రైబ్యునళ్ల తదితర సంస్థల్లో లోయర్ డివిజనల్ క్లర్క్, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు మొత్తం 3,712 వరకు భర్తీ చేసేందుకు ఈ ప్రకటన జారీ చేసింది. అయితే ఈ పోస్టులను పెంచుతూ తాజాగా స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ప్రకటన జారీ చేసింది. అదనంగా 242 ఖాళీలను జత చేస్తూ కమిషన్ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 3954కి చేరింది.